**SET-4**

**Series BVM**

**Code No. 50**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **7** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **13** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **7** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **13** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 100*

## విభాగం - ఎ

**1.** ఈ కింది వానిలో ఏవైనా **రెండింటికి** గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. $2\frac{1}{2} \times 2=5$

(i) మదిదలపంగ వారలు సమంచిత ధర్మము వల్కరేనినన్

(ii) చేటుకాలమ్మైన జెట్టమాటలు నెఱి

(iii) దక్కను రాజ్యమంచు నకటా ! యిటు దమ్ముని భాగమీక నీ

(iv) పచ్చని వరహాకంటెను పుచ్చిన వరిగంజమేలు మున్నరకవడిన్

**2.** క్రింది వానిలో **రెండింటికి** అలంకారాలను గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : $5\times2=10$

(i) ఆ మేడలు ఆకాశాన్ని ముద్దాడుచున్నవా అన్నట్లున్నది

(ii) నా శిరమున పోసికొంటిని నశింపని దుఃఖపుటగ్ని ఖండముల్

(iii) గాంధీ స్వాతంత్ర్యమును సాధించెను, మహాత్ములకు అసాధ్యమేదియూ లేదు

(iv) రాజు కువలయానందకరుడు

**3.** ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని చదివి తెలుగు లోనికి అనువదించండి : $8\times1=8$

Annie Besant was born on 1st October, 1857. Though she was British socialist, she was a supporter of Indian self-rule. In 1890 she joined the Theosophical Society as a member and later became its president. She visited India where she helped in the establishment of Central Hindu College, and Sind National Collegiate Board in Mumbai in 1902. In 1914 when the world was witnessing World War I, she started All India Home Rule League along with Lokmanya Tilak. This body had many branches in India, and was active the whole year round and mobilized agitations and demonstrations demanding home rule in India. This compelled the Company to declare that they are working towards the Indian self-government. She also joined Indian National Congress and once became president of the Congress for one year. Her active participation in politics gave way to Indians to gain independence. She died on 20th September, 1933 without seeing Independent India.

## విభాగం - బి

**4.** ఈ కింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి : *2×5=10*

భారతీయుల ఆలోచనాశక్తి నిరుపమానమైంది. మేధాశక్తి అద్వితీయమైంది. ఆధ్యాత్మిక చింతనలో భారతీయత ప్రపంచ ప్రజలకు మకుటాయమానమైంది. మనదేశంలో అనేక భాషలు సమన్వయంతో సాగిపోతున్నాయి. విజ్ఞాన భాండాగారమైన ఈ భారతదేశంలో వేదశాఖలు అవిర్భవించాయి. అదికావ్యం మన నేలపైనే రాయబడింది. ఈ దేశంలో పుట్టినందుకు ప్రతి భారతీయుడు గర్వించాలి. ఎందరో మనదేశం కోసం ప్రాణాలర్పించి దేశభక్తిలో భారతీయులు అసమాన దురంధరులని నిరూపించారు. 'జీవితం కరిగిపోయే మంచు ఉన్నదాంట్లో నలుగురికి పంచు' అన్న వాస్తవం యువతను కదలించాలి. 'సొంతలాభం కొంతమానుకొని పొరుగువారికి తోడుపడాలి' అన్న భావన యువత ఊపిరి కావాలి. దేశభక్తి ప్రకటించవలసిన వాటిలో దేశసంస్కృతి మొదటిది. మానవ జీవనానికి మెరుగులు దిద్దేది సంస్కారం. ఏ వ్యక్తికైనా గౌరవాన్ని ఇనుమడింపజేసేది తన నడవడిని అభివృద్ధి చేసేది సంస్కారమే. చక్కని సంప్రదాయాన్ని మానవతా స్వభావాన్ని, నైతిక విలువలను సంస్కారమే పెంపొందిస్తుంది. మూఢాచారాలను, మతవైషమ్యాలను సంస్కారం దూరం చేస్తుంది. ఆ సంస్కారమే దేశపురోగతికి పాటుపడే శక్తి సామర్థ్యాలను కలుగుజేస్తుంది. విద్యార్థి దశనుంచే ఉత్తమ సంస్కారం పెంపొందితే అదే దేశ భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు. దేశభక్తికి క్రమశిక్షణ ప్రధాన సోపానం. ఎని సద్గుణాలున్నా క్రమశిక్షణలేని మానవజీవితం చంద్రుడులేని రాత్రిలాగా కాంతిహీనమవుతుంది. క్రమశిక్షణ మానవ వ్యక్తిత్వాన్ని. శీలసంపదను తీర్చిదిద్దుతుంది. దేశభక్తిని కలిగించడానికి క్రమశిక్షణ ప్రథమసోపానం అవుతుంది.

**ప్రశ్నలు:**

(i) భారతదేశపు గొప్పతనాలు ఏవి ?

(ii) దేశభక్తికి కావలసినవి ఏవి ?

(iii) సంస్కారంవల్ల ప్రయోజనమేమిటి ?

(iv) క్రమశిక్షణ అవసరం ఏమిటి ?

(v) యువత ఎలా ఉండాలి ?

## విభాగం – సి

**5.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు 200 పదాల్లో వ్యాసం రాయండి : *10×1=10*

(i) ఆరోగ్యం–పరిశుభ్రత

(ii) మన సంస్కృతి

(iii) సెల్‌ఫోనువల్ల కలిగే నష్టాలు

## విభాగం – డి

**6.** ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **నాలుగింటికి** ఏకవాక్య / పదరూపంలో సమాధానాలు రాయండి : *1×4=4*

(i) తెలుగు ఏ భాషా కుటుంబానికి చెందింది ?

(ii) రావిభారతి తల్లిదండ్రులెవరు ?

(iii) నరభోక్తలు ఎవరు ?

(iv) ‘విప్లవమాత’ ఎవరు ?

(v) పేర్నాల వెట్టుడు అంటే ఏమిటి ?

(vi) నరళాదేవి చౌదురాణిది ఏ రాష్ట్రం ?

7. ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **రెండింటికి** 120 పదాలలో సమాధానాలు రాయండి : *5×2=10*

(i) తెలంగాణా భాషలో కనిపించే ప్రత్యేక పదాలను గురించి రాయండి.

(ii) సునంద, సరళాదేవి చేసిన సేవలను గురించి వివరించండి.

(iii) ప్రకృతికి సంస్కృతికి ఉన్న భేదాన్ని వివరించండి.

(iv) సినారె గురించి రచయిత్రి చెప్పిన విశేషాలేవి ?

8. క్రింది వాటిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థంవ్రాసి తాత్పర్యాన్ని పేర్కొనండి : *8×1=8*

(i) ఎదలందు కొలువున్న మెలనాగ యొక్కర్తు
సగమేన నిలిచిన చానయొర్తు
మాట నిక్కమటంచు మాటిమాటికి మంది
నోటిలోన బడెడి బోటియొర్తు
ధనబల సుగుణమ్ము మనములో దనువులో
మాటల మేటియై మగని విడక
ముగ్గురమ్మల నిగ్గు ముదితలో నునుసిగ్గు
కాపు కలువకంటి కదలివచ్చె
పొలము కలుపు దీయుటకుగా బొలతి మిన్న
వచ్చె మురిపాలు వరిలోన బాలుబడెను
పొట్టకునువచ్చె నీనెను బొలముపండె
గడుపుబండెను ముడుపుల కుడుపులయ్యె

(ii) అక్కట ధర్మనందనుని యాస్యమునందొకనాడు గడుప
లొక్కడు లేదు, నీ కొడుకు లొండొరు మీఱి నికృష్టవాక్యముల్
పెక్కులు పెక్కుభంగంలను ప్రేలుచు నుండగ నీవు దానికిప్
స్రుక్కక వించు నుండె దనురూపమె నీ కిది కౌరవేశ్వరా ?

**9.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాలను రాయండి : *3×1=3*

(i) ఎల్లవారికి దుఃఖమిట్టిద కాదె

(ii) ప్రతిపార్టి మంచిదే మనిషి మంచివాడైతే

**10.** ఈ కింది వానిలో **ఒక** దానికి నూట యాభై (150) పదములలో సమాధానం రాయండి : *8×1=8*

(i) విదురుడు పాండవులను గురించి చెప్పిన విశేషాలు ఏవి ?

(ii) తల్లిలేని పిల్లల పరిస్థితి ఎలా ఉంటుందని పాల్కురికి చెప్పాడు ?

(iii) రైతు ఔన్నత్యాన్ని కవి ఎలా వర్ణించాడు ?

**11.** ఈ కింది వానిలో **ఒకదానికి** 150 పదాలలో సమాధానం రాయండి : *8×1=8*

(i) రామయ్య, చంద్ర పాత్రల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి

(ii) గాంధీమహాత్ముని గుణగణాలను దాశరథి ఏ విధంగా వర్ణించాడు ?

**12.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 150 పదాలలో సమాధానం రాయండి : *8×1=8*

(i) ధూర్జటి రచనలను పరిచయం చేయండి.

(ii) సినారె కవిత్వాన్ని గురించి రాయండి.

(iii) తెనాలి రామకృష్ణని రచనా విధానాన్ని తెలపండి.

**13.** ఈ కింది వానిలో ఏవైనా **రెండింటికి** 100 పదాలలో సమాధానాలు రాయండి : *4×2=8*

(i) వేమన పద్యాల్లోని నీతులను గురించి రాయండి.

(ii) ఏదైనా ఒక నవలను గురించి రాయండి.

(iii) నాటకాలు ఎన్ని రకాలు ?

(iv) శతక ప్రక్రియ ఆవిర్భావ వికాసాలను తెలపండి.